**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.31.10.2018.**

## <u>చట్టవ్యతిరేకంగా ట్రాఫిక్‌కు మరియు ప్రజలకు అసౌకర్యం కలిగించిన కేసులో నిందితునకు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.564/2015 సెక్షన్ 341, 188, 290 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ, పటమటకు చెందిన కనుమూరి నాగవెంట దుర్గారావు(33)పై ది.31.10.2018న (7వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్) సీనియర్ సివిల్ జడ్జి కమ్ రైల్వే కోర్టులో నేరం రుజువైనందున నిందితునకు రూ.700 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో బందరు రోడ్డులో గల "నీరూస్ షోరూమ్" నూతనంగా ప్రారంభించుచున్న సందర్భంగా ది.02.10.2015న సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల సమయంలో సినీనటి అయిన కాజల్ ఆ షాపును ప్రారంభించడానికి రాగా ఆకార్యక్రమ ఆర్గనైజర్ అయిన పై నిందితుడు పోలీసు వారు ఇచ్చిన అనుమతికి విరుద్దగా నిబంధనలను ఉల్లంగించి రోడ్డుపైన స్టేజిని నిర్మించి సౌండ్ సిస్టం పెట్టి ప్రజలకు మరియు ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించడం జరిగింది.

ఈ క్రమంలో కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ రమేష్ కుమార్ గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ బి.రామమోహన్ గారు కేసు నమోదు చేయగా, ఎస్.ఐ శ్రీ టి.మురళీ గారు కేసు దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, పటమటకు చెందిన కనుమూరి నాగవెంట దుర్గారావు(33)ను అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, పటమటకు చెందిన కనుమూరి నాగవెంట దుర్గారావు(33)పై కేసు నిరూపించ బడటంతో, (7వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్) సీనియర్ సివిల్ జడ్జి కమ్ రైల్వే కోర్టు జడ్జి శ్రీ పి.కోటేశ్వర రావు గారు, ఈ రోజు అనగా ది.31.10.2018న నిందితునకు రూ.700 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి పి.పద్మావతి గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో ఆరుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---